జెమిని
సమర్పించు

మంచిరోజులు వచ్చాయి

ఈస్ట్‌మన్ కలర్



దర్శకత్వం:
వి. మధుసూదనరావు

నిర్మాత:
ఎస్. ఎస్. బాలన్

మాటలు: బొల్లిముంత శివరామకృష్ణ
పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి, దాశరథి
కొసరాజు, దేవులపల్లి కృష్ణశాస్త్రి
సంగీతం: టి. చలపతిరావు
కెమెరా: సెల్వరాజ్

తారాగణం

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి, నాగభూషణం,
ధూళిపాళ, కృష్ణంరాజు, సత్యనారాయణ (గెస్ట్),
కాంచన, అంజలీదేవి, గీతాంజలి, నిర్మల.

నిర్మాత :
యస్. యస్. బాలన్

దర్శకత్వం :
వి. మధుసూదనరావు

ఆంధ్ర - సీడెడ్ : నవయుగ

నిజాం : జెమిని

★

కథాసంగ్రహం

ఉన్నవాళ్ళను తగ్గించడం, లేనివాళ్ళను పెంచడం సోషలిజం. ఆ సోషలిస్టు సమాజం కోసమే పోరాటాలు.

పాతకీ, కొత్తకీ ఘర్షణ నిరంతరం జరుగుతుండేదే - ఆ సంఘర్షణ నుంచే సమాజం ముందుకు సాగుతుంది - జనానికి మంచిరోజులు వస్తాయి.

డబ్బే హోదాగా పెత్తనం చలాయిస్తున్న బంగారయ్యకి, అతని పాలేరు కొడుకు యువతరం గోపాలంతో ఘర్షణ వస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో బంగారయ్య ధన బలానికీ, గోపాలం జన బలానికీ పోటీవచ్చి జన బలం జయిస్తుంది. గోపాలం ప్రెసిడెంటు అవుతాడు.

బంగారయ్య ముద్దుల కూతురు కాలేజీ బ్యూటి. నవనాగరిక యువతి. పరిస్థితుల ప్రభావంవల్ల పల్లెటూరు శ్రమజీవి గోపాలంచేత తాళి గట్టించుకుంటుంది. కాని అతన్ని భర్తగా స్వీకరించలేకపోయింది.

కలవాళ్ళు - లేనివాళ్ళ మధ్య సంఘర్షణ

భార్యా - భర్తల మధ్య వైరుధ్యం

మంచీ - చెడుల మధ్య పోరాటాలు

ఇవన్నీ ఎలా పరిష్కారమయ్యాయి ?

ఎలా మంచిరోజులు వచ్చాయి ?

నేడే — మీ అభిమాన వెండితెరపై చూడండి.

పాటలు

రచన : పాట నెం. 1 పాడినవారు :

సి. నారాయణరెడ్డి ఘంటసాల, సుశీల అండ్ కోరస్

పల్లవి : పదరా! పదరా!
నడుంకట్టి పిడికిలెత్తి పదరా
నవ విప్లవ శంఖమూది పదరా
పడగెత్తే స్వార్థపరుల
అడుగడుగున తరిమికొట్టి పదరా
మంచిరోజు లొచ్చాయి పదరా.

చరణం : కలిగినోళ్ళ జులుములింక సాగవురా! వాళ్ళ
దోపిడీలు, దురంతాలు చెల్లవురా
కార్మికులు - కర్షకులు, పీడితులు, తాడితులు
సంకెళ్ళను తెంచుకు సాగాలిరా
మంచిరోజు లొచ్చాయి పదరా.

చరణం : ఒళ్ళువంచి పని చేయనివాళ్ళు పరుల
నోళ్ళుకొట్టి బతికే గొప్పోళ్ళు
పెట్టెల్లో దాచుకున్న పుట్టెడు ధన రాసులను
పదుగురికి పంచుదాము పదరా
సమభావం పెంచుదాము పదరా
మంచిరోజు లొచ్చాయి పదరా!

రచన : కొసరాజు పాట నెం. 2 పాడినవారు : ఘంటసాల

పల్లవి : సిరిపల్లె చిన్నది
చిందులు వేస్తున్నది
చిన్న గాలి తాకిడికే
చిర్రుబుర్రుమన్నది
ఓయమ్మో - భయమేస్తున్నది ॥సిరిపల్లె॥

చరణం : మొన్న మొన్న ఈ పల్లెటూరిలో
పుట్టిన బుజ్జాయి
నిన్నటిదాకా పరికిణీ కట్టి
తిరిగిన పాపాయి
బస్తీ మకాముపెట్టి - బడాయినేర్చుక వచ్చి
బుట్టబొమ్మలా గౌనువేసుకొని
పోజులుకొడుతూ ఉన్నది ॥సిరిప॥

చరణం : ఇప్పుడిప్పుడే అందనునుండి
దిగింది దొరసాని

వచ్చీరానీ ఇంగిలీసులో
దంచుతోంది రాని
బాసపీసు రేగిందంటే - ఒళ్ళు పంబరేగేనండి
అబ్బ తాచుపాములా పడగ విప్పుకొని
తై తై మన్నది ॥సిరిపల్లె॥

చరణం : సిగ్గేతెలియని చిలిపి కళ్ళకు
నల్లని అద్దాలెందుకు
తేనెలు చిలికే తెలుగు ఉండగా
ఇంగిలీసు మోజెందుకు
నోరు మంచిదైనప్పుడు - ఊరు మంచిదే ఎప్పుడు
తెలుసుకోలేని బుల్లెమ్మలకు - తప్పవులే తిప్పలు ॥సిరిపల్లె॥

పాట నెం. 3

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు : పి. సుశీల

పల్లవి : ఎగిరే గువ్వ ఏమంది ?
విసిరే గాలి ఏమంది ?
ప్రకృతిలోన స్వేచ్ఛకన్న
మిన్నలేనే లేదంది ॥ఎగిరే॥

చరణం : పూలకెందుకు కలిగెనే ఈ ఘుమ ఘుమలు
ఈ మధురిమలు
తీగ లెన్నడు నేర్చెనే ఈ అల్లికలు
ఈ అమరికలు
స్వేచ్ఛకోరే మనసువుంటే
పొందలేనిది యేముంది ॥ఎగిరే॥

చరణం : కోకిలెన్నడు నేర్చెనే ఈ సరిగమలు
సరాగములు
నెమలి కెవ్వరు నేర్పిరే ఈ లయగతులు
ఈ స్వరజతులు
స్వేచ్ఛకోరే మనసువుంటే
నేర్వలేనిది యేముంది ॥ఎగిరే॥

చరణం : శిరసు వంచక నిలువనా గుడి గోపురమై
గిరి శిఖరమునై
అవధులన్నీ దాటనా ప్రభంజనమై
జలపాతమునై
స్వేచ్ఛకోరే మనసునాది
...కి నా కెదురేముంది ॥ఎగిరే॥

పాట నెం. 4

రచన :
కొసరాజు

పాడినవారు :
ఘంటసాల అండ్ కోరస్

సాకి : ఏటేటా వస్తుంది సంక్రాంతి పండగ
బీదసాదల కెల్ల ప్రియమైన పండగ

పల్లవి : ఈ నాటి సంక్రాంతి అసలైన పండగ
సిసలైన పండగ
కష్టజీవులకు అది ఎంతో కన్నుల పండగ
అది కన్నుల పండగ
ఎవ్వరేమి అనుకున్నా - ఎంతమంది కాదన్నా
ఉన్నవాళ్ళ పెత్తనం ఊడుతుందిలే
సోషలిజం వచ్చే రోజు - దగ్గరుందిలే ॥ఈ నాటి॥

చరణం : గుడిసె కాపురాలు మాకు ఉండబోవులే ఈ
కారులు మేడలు కొద్దిమందికే స్థిరము కావులే
ఓడలు బండ్లై - బండ్లు ఓడలై
తాదుమారు ఎపుడైనా తప్పదులే తప్పదులే ॥ఈ నాటి॥

చరణం : ఎగిరిపడే పులిబిడ్డలు పాపం ఏమైపోతారు
పిల్లుల్లాగా తోకముడుచుకొని మ్యావ్ మ్యావ్ మంటారు
కిక్కురుమనక - కుక్కిన పేనై
చాటుగా నక్కుతారు - చల్లగా జారుకుంటారు ॥ఈ నాటి॥

పాట నెం : 5

రచన: దేవులపల్లి

పాడినవారు : ఘంటసాల

పల్లవి : నేలతో నీడ అన్నది నను తాకరాదని
పగటితో రేయి అన్నది నను తాకరాదని
నీరు తన్ను తాకరాదని గడ్డిపరక అన్నది
నేడు భర్తనే తాకరాదని ఒక భార్య అన్నది

చరణం : వేలి కొసలు తాకనిదే వీణ పాట పాడేనా ?
చల్లగాలి తాకనిదే నల్ల మబ్బు కురిసేనా ?
తల్లి తండ్రి ఒకరి నొకరు తాకనిదే
నీవు లేవు, నేను లేను, లోకమే లేదులే ॥నేలతో॥

చరణం : రవి కిరణం తాకనిదే నవ కమలం విరిసేనా
మధుపం తను తాకనిదే మందారం మురిసేనా
మేను మేను తాకనిదే మనసు మనసు కలవనిదే
మమతలేదు, మనిషిలేదు, మనుగడయే లేదులే ॥నేలతో॥

చరణం : అంటరాని తనము - ఒంటరి తనము
అనాదిగా మీ జాతికి అదే మూలధనము

ఇక సమభావం, సమధర్మం, సహజీవన మనివార్యం
తెలుసుకొనుట మీ ధర్మం – తెలియకుంటె మీ ఖర్మం ॥నేలతో॥

రచన : పాట నెం. 6 పాడినవారు :
సి. నారాయణరెడ్డి ఘంటసాల, సుశీల అండ్ కోరస్

పల్లవి : పదరా – పదరా
నడుంకట్టి పిడికిలెత్తి పదరా
నవ విప్లవ శంఖమూది పదరా
పడగెత్తే స్వార్థపరుల
అడుగడుగున తరిమికొట్టి – పదరా
మంచిరోజు లొచ్చాయి పదరా.

చరణం : చెమటోడ్చి పనిచేయని సోమరులకు చోటు లేదురా
పదుగురితో కలిసి రాని బాబులకిక బతుకు లేదురా
గునపమెత్తి – సుత్తిపట్టి
కొండలనే పిండికొట్టి
నదులను మళ్ళించుదాము పదరా – రత –
నాలను పండించుదాము పదరా
మంచిరోజు లొచ్చాయి పదరా.

పాట నెం. 7

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు : పి. సుశీల–
ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి : ఎందుకే పిరికితనం
చాలునే కలికితనం
రా – తెంచుకొని రా – తెలుసుకొని రా !
బంధనా లెందుకు – ఎందుకు – ఎందుకు ॥ఎందుకే॥

చరణం : పెళ్ళంటే ఒక ఒప్పందం – అది
కోరేదే అనుబంధం
ఆ అనుబంధం లేనినాడు
మనువూ, మనసూ కలవని నాడు
మంగళ సూత్రమె ఉరితాడు – ఉరితాడు – ఉరితాడు
రా – తెంచుకొని రా – తెలుసుకొని రా !
పంజరా లెందుకు – ఎందుకు – ఎందుకు ! ॥ఎందుకే॥

చరణం : మాంగల్యమే సతీమణి ప్రాణమందురే
పసుపు, కుంకుమ పడతి సౌభాగ్యమందురే
సౌశీల్యమే మగువ సహజ గుణమందురే
సహనమే స్త్రీజాతి మూలధనమందురే

చరణం : నువు చెప్పేది పాతపురాణం
నువు మెచ్చేది కొత్త సమాజం
స్వార్థపరులూ సౌఖ్యం కోసం
చల్లని సూక్తులు వల్లించి – స్త్రీ
జాతికి వేసిరి సంకెళ్ళు – సంకెళ్ళు – సంకెళ్ళు
రా – తెంచుకొని రా – తెలుసుకొని రా
ఉక్కు తెరలెందుకు – ఎందుకు – ఎందుకు

చరణం : ఈ తాళి ఏ రీతి విడనాడనే ?
ఎటుల ఈ సంఘాని కెదురీదనే ?
పదిమంది నను చూచి పకపకా నవ్వరా ?
నా పేరు, నా పరువు గంగలో కలపరా

చరణం : నీ నరాల నిండా పిరికి మందు
అరె కలేజ వుంటే ఉరుకుముందు
రాజ్యాలైనా రాకెట్లయినా
రమణులు నడిపే ఈ రోజుల్లో
ఇంకా యెందుకు – వాదనలు – వేదనలు – రోదనలు
రా – తెంచుకొని రా – తెలుసుకొని రా
బంధనా లెందుకు – ఎందుకు – ఎందుకు....

పాట నెం. 8

పాడినవారు : ఘంటసాల

రచన : దాశరథి

పల్లవి : యెక్కడికమ్మా ఈ పయనం ?
యేమిటి తల్లీ నీ గమ్యం ?
చెదరిన హృదయముతో
చెమరిన కన్నులతో "యెక్కడికమ్మా"

చరణం : కన్న ఇంటిలో చోటే లేదు
ఉన్న ఇంటిలో సుఖమే లేదు
చిరునవ్వులతో వెలిగే బ్రతుకే
చీకటి పాలై పోయెనులే "యెక్కడికమ్మా"

చరణం : తెలియక చేసిన చిన్న నేరమే
కలకాలం నిను వెంటాడాలా ?
మమతలు చూపి మన్నించవలసిన
పతియే నీపై పగబూనాలా ? "యెక్కడికమ్మా"

సాంకేతిక నిపుణులు

కథ	:	యమ్. రాజగోపాల్
సంభాషణలు	:	బొల్లిముంత శివరామకృష్ణ
పాటలు	:	సి. నారాయణరెడ్డి, కొసరాజు దేవులపల్లి, దాశరధి
సంగీతం	:	టి. చలపతిరావు
కూర్పు	:	యమ్. ఉమానాధ్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	:	పి. యస్. సెల్వరాజ్
కళా దర్శకుడు	:	యం. ఎస్. జానకిరామ్
నృత్య దర్శకులు	:	సుందరం, చిన్ని-సంపత్
రికార్డింగ్ అండ్ రీరికార్డింగ్	:	పి. వి. కోటేశ్వరరావు (జెమిని)
ప్రాసెసింగ్	:	జెమిని కలర్ లేబొరేటరీ
శబ్దగ్రహణం	:	యస్. పి. గాంధి
ప్రొడక్షన్ మేనేజర్లు	:	ఆర్. రమణి, యమ్. రామారావు
నిర్మాణ నిర్వహణ	:	వి. యస్. శర్మ
సహాయ దర్శకులు	:	వి. శివాజీప్రసాద్, టి. ఎల్. వి. ప్రసాద్, యన్. బుల్లెయ్యరెడ్డి
అసోసియేట్ డైరెక్టర్	:	ఎ. కోదండరామిరెడ్డి

నిర్మాత :
యస్. యస్. బాలన్

దర్శకత్వం :
వి మధుసూదనరావు

పాటల పుస్తకం వెల : **20** పైసలు

జెమిని విడుదల

స్వతంత్ర ఆర్ట్సు ప్రింటర్సు, విజయవాడ 4.